సూర్య 18వ వసంతంలోకి.. www.suryaa.com

EVENING EDITION

నేటి దినపత్రిక సూర్య www.suryaa.com

4 PM www.suryaa.com

శనివారం 06-09-2025 పేజీలు: 02






## గంగమ్మ ఒడికి చేరిన
# ఖైరతాబాద్ గణనాథుడు

ఖైరతాబాద్ గణనాథుడు గంగమ్మ ఒడికి చేరుకున్నాడు. లక్షలాది భక్తుల మధ్య మహా గణపతి ట్యాంక్‌బండ్‌లో నిమజ్జనమయ్యాడు. ఉదయం 7.30 గంటలకు ప్రారంభమైన బడా గణేశ్ శోభాయాత్ర మధ్యాహ్నం 12 గంటలకు ట్యాంక్‌బండ్‌కు చేరుకుంది. దారిపొడవున ఎక్కడ చూసినా గణపతి బప్ప మోరియా అంటూ చిన్నాపెద్దా అంతా వారి భక్తిని చాటుకున్నారు. అడుగడుగున మహాగణపతికి నీరాజనం పలికారు. మహాగణపతిని చూసేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలి రావడంతో ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాలు కిక్కిరిసిపోయాయి. విజయవాడ నుంచి ప్రత్యేకంగా తీసుకొచ్చిన వాహనంలో 70 టన్నుల భారీ గణనాథుడి శోభాయాత్ర నిర్వహించారు. భక్తుల కోలాహలం నడుమ ఎన్టీఆర్ మార్గ్‌లోని నాలుగో క్రేన్ వద్దకు చేరిన లంబోధరుడికి.. ఖైరతాబాద్ ఉత్సవసమితి సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారీ క్రేన్ సహాయంతో హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనం చేశారు.





## 'నా జీవితం తెలంగాణ ప్రజల ముందు తెరిచిన పుస్తకం..'
# పార్టీ నిర్ణయం శిరోధార్యం: హరీష్ రావు

విదేశీ పర్యటన ముగించుకుని రాష్ట్రానికి చేరుకున్నారు మాజీ మంత్రి హరీష్ రావు.. తనపై కవిత చేసిన ఆరోపణలపై స్పందించారు. నా జీవితం తెలంగాణ ప్రజల ముందు తెరిచిన పుస్తకం అన్నారు. కొందరు నాయకులు, పార్టీలు చేసిన ఆరోపణలే కవిత చేశారు. కవిత వ్యాఖ్యలు ఆమె విజ్ఞతకే వదిలేస్తున్నా అని హరీష్ రావు తెలిపారు. కవిత విషయంలో పార్టీ ఇప్పటికే ఓ నిర్ణయం తీసుకుందని హరీష్ గుర్తు చేశారు. కవిత వ్యాఖ్యలను లైట్ తీసుకున్న హరీష్.. ప్రజల కష్టాలపైనే తమ ఫోకస్ ఉంటుందని ఎయిర్‌పోర్టులో స్పందించారు. రాష్ట్ర సాధనలో నా నిబద్ధత, పాత్ర అందరికీ తెలిసిందే అని ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. రెండున్నర దశాబ్దాలుగా క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా ఉన్నానని, ఎవరి విషయంలోనైనా పార్టీ నిర్ణయమే ఫైనల్. పార్టీకి కేసీఆరే సుప్రీం అని స్పష్టం చేశారు. కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్‌ను తిరిగి అధికారంలోకి తెస్తామని హరీష్ రావు స్పష్టం చేశారు. మరోవైపు రేవంత్ సర్కార్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు హరీష్ రావు. ఎరువుల దొరకక రైతులు గోస పడుతున్నారు. వరదలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దశాబ్దకాలం మేం ఎంతో



కష్టపడి నిర్మించిన వ్యవస్థలను.. ఒక్కొక్కటిగా కాంగ్రెస్ ప్రభుత్వం కూలుస్తూ వస్తుందని హరీష్ రావు విమర్శించారు. తెలంగాణ ద్రోహుల నుంచి రాష్ట్రాన్ని కాపాడటమే మా లక్ష్యమని హరీష్ అన్నారు. మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని హరీష్ ధీమా వ్యక్తం చేశారు. ఎయిర్‌పోర్ట్ నుంచి నేరుగా హైదరాబాద్‌లోని తన నివాసానికి వెళ్లిన హరీష్‌రావు.. అక్కడి నుంచి పార్టీ అధినేత కేసీఆర్‌ను కలిసేందుకు వెళ్లనున్నారు. విదేశీ పర్యటన తర్వాత శనివారం (సెప్టెంబర్ 6) ఎర్రవెల్లికి వెళ్లనున్నారు హరీష్‌రావు. ఫామ్‌హౌస్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో భేటీ కానున్నట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా కవిత వాఖ్యలపై కేసీఆర్‌తో చర్చించనున్నారు హరీష్. కేసీఆర్‌తో చర్చించాక ఎలా స్పందిస్తారో అన్నదీ ఉత్కంఠగా మారింది.



## యాదగిరిగుట్ట ఆలయం మూసివేత

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని రేపు (ఆదివారం) సంపూర్ణ చంద్ర గ్రహణం సందర్భంగా 12 గంటలకు మూసివేయనున్నారు. రేపు మధ్యాహ్నం 12 గంటలకు ఆలయాన్ని మూసివేసి ఎల్లుండి ఉదయం తెల్లవారుజామున 3.30గంటలకు ఆలయాన్ని తెరువనున్నారు ఆలయ అధికారులు. ఈ మేరకు ఆలయ అధికారులు ఓ ప్రకటన విడుదల చేశారు. ఆదివారం రాత్రి 9.56కు ప్రారంభమై రాత్రి 1.26గంటలకు ముగియనుంది సంపూర్ణ చంద్ర గ్రహణం. రేపు మధ్యాహ్నం 12 గంటల అనంతరం దర్శనాలు, నిత్యా కైంకర్యాలు, సత్యనారాయణ స్వామి వ్రతాలు, వాహన పూజలు నిలిపివేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఎల్లుండి ఉదయం 3.30కి ఆలయాన్ని తెరిచి సంప్రోక్షణ కార్యక్రమంతో పాటు యథావిధిగా నిత్యా కైంకర్యాలు నిర్వహించి భక్తులను దర్శనాలకు అనుమతిస్తామని ఆలయ అధికారులు పేర్కొన్నారు.



## వరద ప్రభావిత రాష్ట్రాల్లో పర్యటించనున్న
# ప్రధాని మోదీ

ఉత్తరాదిన భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలు రాష్ట్రాల్లో ఊర్లకు ఊర్లే నీటమునిగాయి. ఈ నేపథ్యంలో వరద ప్రభావిత రాష్ట్రాల్లో ప్రధాని మోదీ (PM Modi) పర్యటించనున్నారు. తద్వారా క్షేత్రస్థాయి పరిస్థితులతోపాటు బాధితులకు అందుతున్న సహాయక చర్యలను గురించి తెలుసుకోనున్నారు. అయితే ప్రధాని మోదీ షెడ్యూల్ ఖరారైనప్పటికీ అధికారికంగా ఇంకా వెల్లడించలేదు. ఏయే రాష్ట్రాల్లో పర్యటిస్తారనే దానిపై స్పష్టత రావాల్సి ఉన్నది. కాగా, ఉత్తరభారతంలోని జమ్మూకశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్, ఉత్తరాఖండ్‌లో వర్షాలకు భారీగా కురుస్తున్నాయి. దీంతో ఆకస్మిక వరదలు ముంచెత్తడంతో పలు ప్రాంతాలు నీటమునిగాయి. వర్షాకాలం ప్రారంభమైన జూన్ నుంచి ఇప్పటివరకు ఈ నాలుగు రాష్ట్రాల్లో 500 మందికిపైగా మరణించారు. ఒక్క హిమాచల్ ప్రదేశ్‌లోనే జూన్ 20 నుంచి ఇప్పటివరకు 95 ఆకస్మిక వరదలు, 45 మేఘ విస్ఫోటనాలు, 132 భారీ కొండచరియలు విరిగిపడిన ఘటనలు నమోదయ్యాయి. దీంతో సుమారు 355 మంది మరణించగా, 49 మంది ఆచూకీ లేకుండా పోయారు. భారీ వర్షాలు రాష్ట్రంలో రూ.3,787 కోట్ల మేర నష్టం సంభవించింది. అదేవిధంగా వరదల ధాటికి మండి, శిమ్లా, కుల్లు, చంబా జిల్లాలతో సహా 1217 చోట్ల రోడ్లు కొట్టుకుపోయాయి.

## కాంట్రాక్టర్ ఆత్మహత్య....
# మాజీ మున్సిపల్ చైర్మన్ ఇంటిపై దాడి

మాజీ మున్సిపల్ చైర్మన్, కాంట్రాక్టర్ మధ్య గొడవ జరిగింది. కాంట్రాక్టర్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం_ _ _. ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు చౌదరి, ఇల్లందు ప్రముఖ కాంట్రాక్టర్ గడపర్తి శ్రీనివాస్ చౌదరి మధ్య ఆర్థిక లావాదేవీల విషయంలో పెద్ద గొడవ జరిగింది. ఖమ్మంలో ఇద్దరికీ పెద్ద ఎత్తున ఘర్షణ చోటుచేసుకుంది. శుక్రవారం రాత్రి మనోవేదనకు గురైన గడపర్తి శ్రీను కారేపల్లి మండలం మొట్లగూడెం గ్రామానికి చేరుకొని పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.

# 13 నుంచి టీవీకే అధినేత విజయ్ పర్యటన

తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు, సినీనటుడు విజయ్ ఈ నెల 13 నుంచి ఎన్నికల ప్రచారానికి సిద్ధమవుతున్నారు. ఆ మేరకు తిరుచ్చి నగరంలో ఆయన ప్రచారం ప్రారంభించనున్నారని పార్టీ నేతలు తెలిపారు. విజయ్ పర్యటన కోసం సకల సదుపాయాలతో ఓ లగ్జరీ బస్సు పయనూరులోని ఆయన నివాసం వద్ద సిద్ధంగా ఉందని చెప్పారు. శాసనసభ ఎన్నికలకు ఇక ఎనిమిది నెలలు మాత్రమే ఉండటంతో అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి అన్ని పార్టీల కంటే ముందుగా పర్యటనను ప్రారంభించి ఇప్పటికే వందకు పైగా నియోజకవర్గాలలో ప్రచారం పూర్తి చేశారు. పీఎంకే నేత డాక్టర్ అన్బుమణి, డీఎండీకే ప్రధాన కార్యదర్శి ప్రేమలత కూడా పర్యటన చేస్తున్నారు. టీవీకే నేత విజయ్ ఇటీవలే మదురై నగరంలో పార్టీ ద్వితీయ మహానాడు నిర్వహించి రాష్ట్ర వ్యాప్త పర్యటనకు సిద్ధమవుతున్నారు. ఈ విషయమై పార్టీ నిర్వాహకులు మాట్లాడుతూ ఈ నెల 13, 14 తేదీల్లో విజయ్ పర్యటన ప్రారంభించడం ఖాయమని, సమగ్రమైన వివరాలు త్వరలో వెల్లడించనున్నారని తెలిపారు.



## సెప్టెంబర్ 9 నుంచి ఓటిటిలోకి
# సు ఫ్రమ్ సో


గత కొంత కాలం నుంచి సాలిడ్ హిట్స్ అందిస్తున్న కన్నడ సినిమా నుంచి లేటెస్ట్ గా వచ్చిన మరో బ్లాక్ బస్టర్ హిట్ చిత్రమే "సు ఫ్రమ్ సో". ప్రముఖ నటుడు రాజ్ బి శెట్టి నిర్మాణంలో దర్శకుడు జెపి తుమినాడ్ తెరకెక్కించిన ఇంట్రెస్టింగ్ హారర్ కామెడీ సినిమా ఇది కాగా కన్నడలో భారీ వసూళ్లు అందుకొని బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. మరి ఈ సినిమా తెలుగులో కూడా విడుదల చేశారు కానీ తెలుగులో మాత్రం




అనుకున్న రేంజ్ రెస్పాన్స్ అందుకోలేదు. ఇక ఫైనల్ గా ఈ సినిమా ఓటిటి ఆడియెన్స్ ని అలరించడానికి సిద్ధం అయ్యింది. ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులు జియో హాట్ స్టార్ సొంతం చేసుకోగా అందులో ఈ సినిమా ఈ సెప్టెంబర్ 9 నుంచే అందుబాటులోకి వచ్చేస్తున్నట్టు కన్ఫర్మ్ చేశారు. నిజానికి నిన్న 5నే రావాల్సి ఉంది కానీ వాయిదా పడింది.

# సబలెంకా X అమందా

ప్రతిష్టాత్మక యూఎస్ ఓపెన్‌లో మహిళల సింగిల్స్ ఫైనల్స్ బెర్తులు ఖరారయ్యాయి. అమెరికా అమ్మాయి అమందా అనిసిమోవా, బెలారస్ భామ అరీనా సబలెంకా ఆదివారం టైటిల్ పోరులో తలపడనున్నారు. శుక్రవారం ఆర్థర్ ఆషే స్టేడియం వేదికగా జరిగిన మహిళల సింగిల్స్ సెమీస్ మ్యాచ్‌లలో ఈ ఇద్దరూ తమ ప్రత్యర్థులను చిత్తుచేసి టైటిల్ పోరుకు సిద్ధమయ్యారు. సెమీస్‌లో 8వ సీడ్ అనిసిమోవా.. 6-7 (7/4), 7-6 (7/3), 6-3తో ఈ టోర్నీ మాజీ చాంపియన్, నవోమి ఒసాకా (జపాన్) ను ఓడించి వరుసగా రెండో గ్రాండ్‌స్లామ్ ఫైనల్ చేరింది. ఆమె ఈ ఏడాది వింబుల్డన్ ఫైనల్ చేరిన విషయం తెలిసిందే. 2 గంటల 56 నిమిషాల పాటు హోరాహోరీగా జరిగిన పోరులో 24 ఏండ్ల అమెరికా అమ్మాయి.. తొలి సెట్‌ను టైబ్రేకర్‌లో కోల్పోయినా తర్వాత పుంజుకుంది. రెండో సెట్‌లో లయను అందుకున్న ఆమె.. ఆ సెట్‌ను టైబ్రేక్‌లో గెలుచుకుని పోటీలోకి వచ్చింది. 4-1తో ఆ గేమ్ ఆధిక్యంలో ఉన్నప్పటికీ ఒసాకా దూకుడుగా పాయింట్లు సాధించడంతో ఆ గేమ్ సైతం టైబ్రేక్‌కు వెళ్లింది. టైబ్రేకర్‌లో అమందా విజృంభించి సెట్‌ను సొంతం చేసుకోవడంతో పోరు రసవత్తరమైంది. నిర్ణయాత్మక మూడో సెట్ ఒక దశలో ఒసాకా విజయానికి మూడు పాయింట్ల దూరంలో నిలిచినా అమందా వరుసగా మూడు బ్రేక్ పాయింట్లు సాధించి ఫైనల్ బెర్తును ఖాయం చేసుకుంది.



సూర్య EVENING EDITION 4PM
www.suryaa.com

# బాలాపూర్ గణేషుడి లడ్డూకు రికార్డ్ ధర..

గతేడాది కంటే రూ.4లక్షల 99వేలు అధికం..

భాగ్యనగరంలో అందరి దృష్టిని ఆకర్షించే బాలాపూర్ గణేశుడి లడ్డూ వేలంపాట పూర్తైంది. గతేడాది కంటే రూ.4లక్షల 99వేలు అధికంగా పలికిన లడ్డూ. రికార్డు స్థాయిలో వేలం పాట జరిగింది. బొడ్రాయి దగ్గర వేలం పాట నిర్వహణ మొదటి నుంచి ఎంతో ఉత్సహంగా సాగింది. లడ్డూ వేలం పాటలో 38 మంది పేర్లు నమోదు చేసుకున్నారు. ప్రతి ఏటా పెరుగుతున్న లడ్డూ వేలం పాట ఈ యేడు 4లక్షల 99వేలు అధికంగా పలికింది. బాలాపూర్ గణేష్ లడ్డూకు రికార్డు ధర పలికింది. వేలంలో రూ.35 లక్షలు పలికిన బాలాపూర్ లడ్డూ దక్కించుకున్నారు కర్మన్‌ఘాట్‌కు చెందిన లింగాల దశరథ్‌గౌడ్. గత ఏడాది 30 లక్షల వెయ్యి రూపాయలకు వేలంలో దక్కించుకున్నారు కొలన్ శంకర్‌రెడ్డి. 1994లో 450 రూపాయలతో మొదలైన లడ్డూ వేలం పాట ఇక్కడ ఒక సంప్రదాయంగా మారింది. అప్పటి నుండి బాలాపూర్‌లో పార్టీలకు అతీతంగా



ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ యేడు వేలం పాటకు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలాపూర్‌లో పుట్టిన వాళ్లంతా అదృష్టవంతులేనని అన్నారు. బాలాపూర్ గణనాథుడు కొలువుదీరిన ఈ మహేశ్వరం నియోజకవర్గానికి ఎమ్మెల్యే అవ్వడం తన అదృష్టం అన్నారు సబితా.

# టీచర్లు బాగా పని చేస్తే మళ్లీ నేనే సిఎం

టీచర్లు బాగా ప నిచేస్తే తాను కూడా కేజ్రీవాల్‌లాగా రెండు మూ డు సార్లు సిఎం అవుతానని ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో గతం లో కేజ్రీవాల్ రెండోసారి సిఎం కావడానికి ప్రధా న కారణం విద్యావ్యవస్థలో తీసుకొచ్చిన సమూల మార్పులే అని పేర్కొన్నారు. కేజ్రీవాల్ విద్యావ్యవస్థలో తీసుకొచ్చిన మా ర్పులను ఉపాధ్యాయులు విద్యార్థులకు అందించార ని, మన రాష్ట్రంలో కూ డా టీచర్లు బాగా పనిచేస్తే రెం డోసారి, మూడోసారి ముఖ్యమంత్రి కావాలని తనకు కూడా కొం చెం స్వార్థం ఉందని అన్నారు. టీచర్లే కష్టపడండి నేను సిఎం అవుతా అనట్లేదు మీతో పాటే నే నూ కష్టపడతా అంటూ ఉపాధ్యాయులను ఉద్దేశించి సిఎం వ్యాఖ్యానించారు.తాను ఫామ్‌హౌస్‌లో ప డుకుంటా మళ్లీ సిఎంను చేయండి అనట్లేదని ప రోక్షంగా మాజీ సిఎం కెసిఆర్‌పై విమర్శలు చేశా రు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శుక్రవారం శిల్పకళా వేదికలో నిర్వహించిన టీచర్స్ డే కార్యక్రమం కార్యక్రమం ఘనంగా నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి సిఎం రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఉత్త మ ఉపాధ్యాయులకు అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రు లు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, మండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి, ఎంఎల్‌ఎలు,ఎంఎల్‌సిలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి మా ట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో టీచర్లదే కీలక పాత్ర అని సిఎం అన్నారు. ప్రతి గ్రామానికి జై తెలంగాణ నినాదాన్ని ఉపాధ్యాయులు చేరవేశారని గుర్తు చేశారు. ఆనాడు టీచర్లు జయజయహే తెలంగాణ గీతాన్ని ఆలపించేలా చేశారని చెప్పారు.



ఉత్తమ చిత్రం - కల్కి
ఉత్తమ దర్శకుడు - సుకుమార్
ఉత్తమ దర్శకుడు (క్రిటిక్స్) - ప్రశాంత్ వర్మ
ఉత్తమ నటుడు - అల్లు అర్జున్
ఉత్తమ నటుడు (క్రిటిక్స్) - తేజ సజ్జా
ఉత్తమ నటి - రష్మిక మందన్నా
ఉత్తమ నటి (క్రిటిక్స్) - మీనాక్షి చౌదరి
ఉత్తమ సహాయ నటుడు - అమితాబ్ బచ్చన్
ఉత్తమ సహాయ నటి - అన్నే బెన్
ఉత్తమ సంగీత దర్శకుడు - దేవి శ్రీ ప్రసాద్
ఉత్తమ గీతరచయిత - రామ్ జోగయ్య శాస్త్రి
ఉత్తమ గాయకుడు - శంకర్ బాబు కందుకూరి
ఉత్తమ గాయని - శిల్పా రావు
ఉత్తమ ప్రతినాయకుడు - కమల్ హాసన్







# 'సైమా' 2025 అవార్డ్ విన్నర్స్

దుబాయ్ వేదికగా సౌత్ ఇండియా ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ సైమా 2025 వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. రెండు రోజులు జరుగునున్న ఈ వేడుకలలో మొదటి రోజు తెలుగు, కన్నడ చిత్రాలకు అవార్డులను ప్రకటించగా.. రెండో రోజు తమిళంతో పాటు మలయాళం సినిమాలకు అవార్డులను ప్రకటించనున్నారు. మొదటిరోజు ఈ అవార్డు వేడుకలలో పలు తారలు సందడి చేశారు. ఒకసారి ఈ వేడుకల ఫొటోలు చూసుకుంటే.!




































EVENING EDITION 4PM
సూర్య
www.suryaa.com
EVENING EDITION
సోమవారం | 01 సెప్టెంబర్ 2025
www.suryaa.com 4PM


# కలల నుంచి కార్పొరేట్ శిఖరానికి...

# ముండ్రు ఫణీంద్ర



**జీవితంలో ఎక్కడి నుంచి ప్రారంభమయ్యామన్నది ముఖ్యం కాదు... ఎక్కడికి చేరతామన్నదే మన విలువను నిర్ణయిస్తుంది. మధ్య తరగతి కుటుంబంలో పుట్టి, విద్యార్థి దశ నుంచే కష్టపడుతూ, మూడు విభిన్న రంగాల్లో - సాఫ్ట్‌వేర్, ఆటోమొబైల్, మీడియాలలో తన ముద్ర వేసిన వ్యక్తి ముండ్రు ఫణీంద్ర. ఫణీంద్ర కథ కేవలం వ్యాపార విజయమే కాదు, పట్టుదలతో కలల్ని సాకారం చేసుకున్న ఒక నిజ జీవిత ఉదంతం. జీవితంలో సాధించాలన్న తపన, సాధించేవరకు ఆగని కృషి; ఈ రెండు గుణాలే తనను నేడు విశిష్టమైన వ్యక్తిని చేసాయి.**

1990 సెప్టెంబర్ 19న జన్మించిన ఫణీంద్ర , చిన్నప్పటి నుంచే క్రమశిక్షణ, నిజాయితీ, విద్య పట్ల గౌరవం వంటి విలువలను అలవాటు చేసుకున్నారు.తండ్రి ముండ్రు అబ్రహం నిబద్ధత, తల్లి ముండ్రు మణి సహనం ఆయన వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దాయి.సోదరి మాతంగి రమ్యావిద్యాసాగర్ ఎల్లప్పుడూ అండగా నిలిచి, ప్రతి అడుగులో ప్రోత్సాహం అందించింది.ఈ కుటుంబ బంధమే ఆయన ప్రతి విజయానికి పునాది.

ఫణీంద్ర చిన్నప్పటి నుంచే కేవలం చదువు మీదే కాకుండా, సృజనాత్మక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యం, సాంకేతిక పరిజ్ఞానం పట్ల ఆసక్తిని పెంపొందించుకున్నారు. కొత్త విషయాలను నేర్చుకోవాలనే ఆసక్తి, ఏ పని చేసినా నాణ్యతతో చేయాలనే పట్టుదల ఆయన విజయసుత్రాలు. ఈ విలువలు, ఆయన తల్లిదండ్రులు నేర్పిన జీవన సూత్రాలు, ఆయన ప్రతి నిర్ణయంలో ప్రతిఫలించాయి. ఫణీంద్ర తల్లిదండ్రులు ఎల్లప్పుడూ "ఏ పని చేసినా నాణ్యతతో చేయాలి" అనే సూత్రాన్ని బోధించారు. ఈ విలువలు ఆయన వ్యక్తిత్వానికి గట్టి పునాది వేశాయి.

బి.టెక్ రెండో సంవత్సరం చదువుతున్న సమయం నుంచే ఫణీంద్ర స్వతంత్రంగా పనిచేయడం మొదలుపెట్టారు. గూగుల్ ఆఫ్‌లైన్ అసైన్‌మెంట్లు చేసి, టెక్నాలజీ ప్రపంచాన్ని లోతుగా అర్థం చేసుకున్నారు. ఆ సమయంలోనే దేశ, విదేశాల కస్టమర్ల కోసం అనేక వెబ్‌సైట్లు డిజైన్ చేసి, సాంకేతిక నైపుణ్యాలలోనూ పట్టు సాధించారు. చదువుతో పాటు చేసిన ఈ ప్రాజెక్టులు ఆయనలో విశ్వాసాన్ని పెంచి, పెద్ద స్థాయి ప్రాజెక్టులను తీసుకునే ధైర్యాన్ని ఇచ్చాయి.

"రోజు పగలు కాలేజీ క్లాసులు, రాత్రి ప్రాజెక్టులు... నిద్రకన్నా నా కలలను నిజం చేసుకోవడానికే ఎక్కువ సమయం కేటాయించాను" అని ఆ రోజుల్ని గుర్తుచేసుకుంటూ ఫణీంద్ర చెబుతారు.

దాదాపు పదకొండు సంవత్సరాల కృషి, వ్యూహాత్మక ఆలోచన, మరియు నిరంతర శ్రమతో "దెనిసా టెక్ సాఫ్ట్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్" అనే సాఫ్ట్‌వేర్ సంస్థను స్థాపించారు.ఈ కంపెనీ కస్టమర్ అవసరాలను ముందుగానే అంచనా వేసి, సమయానికి వినూత్న పరిష్కారాలు అందించడంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ఈ సంస్థ కస్టమ్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, వెబ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్, డిజిటల్ మార్కెటింగ్ వంటి విభిన్న సేవలను అందిస్తూ, దేశీయ, అంతర్జాతీయ స్థాయిలో విశ్వాసాన్ని సొంతం చేసుకుంది.

"కస్టమర్-ఫస్ట్" అనే సిద్ధాంతాన్నిఫణీంద్ర ప్రతి ప్రాజెక్ట్‌లో పాటిస్తారు. పారదర్శక విధానాలు, నాణ్యతకు ప్రాధాన్యత, మరియు సమయపాలనలో రాజీ పడని ధోరణి ఈ సంస్థ విజయానికి కారణమయ్యాయి. ఫణీంద్ర నాయకత్వం తో పాటు నాణ్యతతో కూడిన ప్రమాణాలు, బృందంపై నమ్మకం, సృజనాత్మకతకు ప్రోత్సాహం ; కంపెనీకి అంతర్జాతీయ స్థాయిలో పేరు తెచ్చింది.

టెక్నాలజీ రంగంలో విజయాలను అందుకున్న తర్వాత, ఆటోమొబైల్ రంగంలో కూడా అడుగుపెట్టారు.తన భార్య స్రవంతితో కలిసి అబిగైల్ ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ స్థాపించారు.తమ కుమార్తె పేరుతోనే కంపెనీకి పేరు పెట్టడం ద్వారా వ్యాపారానికి కుటుంబ అనుబంధాన్ని జోడించారు.కస్టమర్ విశ్వాసం, పారదర్శక సేవలు, నాణ్యత ; ఇవే అబిగైల్ విజయానికి ప్రధానమైన మూలాలు.

ఫణీంద్ర మీడియా రంగంలో కూడా సమాంతరంగా ముందుకు సాగారు.తెలుగు దినపత్రిక సూర్యలో కార్పొరేట్ జనరల్ మేనేజర్‌గా పనిచేస్తూ, పత్రిక నిర్వహణలో కొత్త విధానాలు తీసుకువచ్చారు.ఆయన దూరదృష్టి, వ్యూహాత్మక ఆలోచనలు పత్రికకు మార్కెట్‌లో కొత్త ఉత్సాహం నింపాయి. భార్య స్రవంతి వ్యాపార నిర్ణయాల్లో భాగస్వామ్యం అవుతూ, ప్రతి సందర్భంలో అండగా నిలిచారు.పిల్లలు అబిగైల్, మాల్విన్ అబ్రహం ఆయన ప్రతీ విజయానికి ప్రేరణ.వ్యాపార ఒత్తిడిలో కూడా కుటుంబంతో గడిపే సమయాన్ని ఫణీంద్ర అత్యంత విలువైనదిగా భావిస్తారు.










వ్యాపారాల్లో ఎప్పుడూ మార్పులు, పోటీలు, మరియు అనిశ్చితి సహజం. ఫణీంద్ర ఈ సవాళ్లను వెనుకడుగు వేయడానికి కారణంగా కాకుండా, కొత్త అవకాశాలుగా మలచుకున్నారు. సాఫ్ట్‌వేర్ రంగంలో ప్రారంభ దశలో నమ్మకం సంపాదించడం, క్లయింట్లను దీర్ఘ కాలంలో ఉండేలా చేయడం పెద్ద సవాల్. కానీ, ప్రతి ప్రాజెక్ట్‌ను సమయానికి, నాణ్యతతో పూర్తి చేయడం ద్వారా ఆ సవాలును అధిగమించారు. అందుకే క్రమంగా అంతర్జాతీయ క్లయింట్ల వరకు ఈ సంస్థ పరిధి విస్తరించింది.


ఆటోమొబైల్ రంగంలోకి అడుగుపెట్టినప్పుడు కూడా కొత్త బ్రాండ్‌ను మార్కెట్‌లో స్థాపించడం అంత సులభం కాదు. పెద్ద కంపెనీల పోటీలో నిలవాలంటే ప్రత్యేకమైన సేవలు, వినూత్న ఆలోచనలు అవసరమని ఫణీంద్ర గుర్తించారు. కస్టమర్-సెంట్రిక్ దృక్పథం, ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ రెండింటిలో సమగ్ర మార్కెటింగ్ వ్యూహం, మరియు కస్టమర్ ఫీడ్‌బ్యాక్ ఆధారంగా మార్పులు చేర్పులు చేయడం ద్వారా "అబిగైల్ ఆటోమొబైల్స్"కు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారు.

ఫణీంద్ర దృష్టిలో వ్యాపారం అంటే కేవలం లాభం కాదు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, సమాజానికి విలువైన మార్పులు తీసుకురావడం ఆయన ప్రధాన లక్ష్యాలు. "వ్యాపారం సమాజాన్ని బలోపేతం చేయగల వేదిక" అని ఆయన నమ్మకం.

మూడు విభిన్న రంగాల్లో విజయాన్ని సాధించడం సమయ నిర్వహణ మాత్రమే కాదు, ప్రతి రంగం ప్రత్యేకతను అర్థం చేసుకుని, సార్వత్రిక నాయకత్వ సూత్రాలను అన్వయించడం అవసరం. ఫణీంద్ర ప్రతి వ్యాపారంలో సమర్థమైన మేనేజ్మెంట్ టీమ్‌ను నిర్మించి, వారికి నిర్ణయాధికారాన్ని ఇచ్చి, వ్యూహాత్మక దిశను మాత్రం తనదైన శైలిలో చూపిస్తారు.

ఫణీంద్ర భవిష్యత్తులో మరిన్ని రంగాలలో తన వ్యాపార పరిధిని విస్తరించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. సాఫ్ట్‌వేర్ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్ ఆధారిత సొల్యూషన్లపై దృష్టి సారించడం, ఆటోమొబైల్ రంగంలో ఎలక్ట్రిక్ వెహికల్ సర్వీసింగ్ మరియు కస్టమైజేషన్ విభాగాలను ప్రవేశపెట్టడం ఆయన ప్రణాళికలో ఉన్నాయి. అలాగే, సమాజానికి ఉపయోగపడే ప్రాజెక్టులపై మరింత దృష్టి పెట్టాలనుకుంటున్నారు. నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ, చిన్న వ్యాపారాలకు డిజిటల్ టూల్స్ అందించడం, మరియు పర్యావరణ స్నేహపూర్వక వ్యాపార మోడల్స్‌ను రూపొందించడం ఆయన భవిష్యత్ కార్యాచరణలో భాగం.





ముండ్రు ఫణీంద్ర జీవన ప్రయాణం కేవలం వ్యక్తిగత విజయ గాథ కాదు , అది ఒక స్పష్టమైన సందేశం కూడా. పట్టుదల, కృషి, నిజాయితీ, మరియు స్పష్టమైన దిశ ఉంటే ఏ కల అయినా నిజం కావచ్చని ఆయన నిరూపించారు. విద్యార్థి దశలోనే అనుభవాన్ని సంపాదించడం నుంచి, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన సంస్థలను స్థాపించడం వరకు, ఆయన ప్రతి అడుగూ ప్రణాళికాబద్ధంగానే కాక, విలువలతో నిండినదే.తన కుటుంబం మద్దతుతో, తన సొంత శ్రమతో, విభిన్న రంగాలలో సుస్థిర స్థానం సంపాదించడమే కాకుండా, సమాజానికి ఉపయోగపడే విధంగా తన వ్యాపారాలను నడపడం ఆయన ప్రత్యేకత. భవిష్యత్తు కోసం ఆయన సాంకేతికతను, నూతన ఆలోచనలను, మరియు మానవీయ దృక్పథాన్ని మిళితం చేయాలనుకోవడం, ఆయనలోని దూరదృష్టిని సూచిస్తుంది.తరతరాలకు ప్రేరణగా నిలిచే ఈ ప్రయాణం, ప్రతి ఒక్కరికీ - "స్వప్నాలను కేవలం చూడకండి, వాటిని సాధించడానికి శ్రమించండి" అనే సత్యాన్ని గుర్తు చేస్తుంది.

Thenisa Tech
Soft Solutions Pvt. Ltd.